# తేనె చినుకులు

(సంప్రదాయాల మంచిమాటలు)



సూర్యప్రసాదరావు

# తేనె చినుకులు

(సంప్రదాయాల మంచిమాటలు)

సూర్యప్రసాదరావు



**స్వరాజ్యలక్ష్మి ప్రచురణలు**

ఖమ్మం.

# THENE CHINUKULU

(CULTURAL AND TRADITIONAL ESSAYS)

By

**SURYA PRASADA RAO**

©Author

సర్వహక్కులు రచయితవి

First Edition

శ్రీఖర కార్తీకమాసం

November, 2011

Copies : 1000

**Price: Rs. 100/-**

DTP SETTING:

Smt K.Lalitha

Sri K.Laxminarayana

Mamillagudem, Khammam

**Cover Design**

RAMPA

**Printers:**

SVR Offset Printers, Vijayawada.

**For Copies :**

**SRI M.SURYA PRASADA RAO**

Retired Lecturer

H.No. 5-6-18/B, Pakabanda Bazar,

Behind Petrol Bunk,

KHAMMAM- 507 001, Cell: 9885156844

email: marojusprao@yahoo.co.in

# చినుకుల చిరుజల్లులు


| విషయము | పేజీ నెం. |
|---|---|
| 1. సంస్కృతి | 01 |
| 2. యోగక్షేమాలు | 16 |
| 3. అధ్యయనం | 23 |
| 4. సంప్రదాయం | 35 |
| 5. సృష్టిలో తీయనిది | 48 |
| 6. గుణత్రయం | 57 |
| 7. కృషితో నాస్తి దుర్భిక్షం | 66 |
| 8. హితం సన్నిహితం | 73 |
| 9. అవస్థాచతుష్టయం | 81 |
| 10. సంస్కారము | 88 |
| 11. నిదానమే ప్రధానము | 95 |
| 12. విద్యాభ్యాసం | 103 |
| 13. గుణాతీతం | 110 |
| 14. సుపుత్రః కులదీపకః | 119 |
| 15. మిత్రత్వం ఓ అద్భుతమైన తత్వం | 127 |
| 16. ప్రదక్షిణం పరమార్థం | 136 |
| 17. త్యాగధనులు...త్యాగరాజులు | 144 |
| 18. సౌశీల్యం | 151 |
| 19. సంస్కారవంతులు | 158 |
| 20. మౌనమాధుర్యం | 166 |

# సంస్కృతి

ఒక జాతి సాంఘిక జీవనంలోని నీతి నియమాలు, సాంఘిక కట్టుబాట్లు, ఉత్తమ మానవ లక్షణాలు, తాత్విక ఆలోచనావిధానాలు, ఆధ్యాత్మిక జ్ఞాన సంపదలు ఆ జాతి సంస్కృతిని చాటి చెబుతాయి.

రామాయణ, మహాభారత కాలాల నాటి నుండి బాహ్యామైన, భౌతికమైన, సంపదలకు, సుఖసంతోషాలకు, భోగలాలసతకు, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలకు మానవ జీవనంలో ప్రాధాన్యత నివ్వకపోవడమే భారతీయ సంస్కృతి వైశిష్ట్యము.

ఒక సనాతన ధర్మం జీవన ప్రమాణాలను రూపొందించి, బోధించి, స్వయంగా ఆలోచించి, జీవించి, ఆదర్శప్రాయులైన వారు ప్రసాదించిన సంస్కృతి వారి అత్యున్నత లక్షణాలను ప్రచారం చేస్తుంది. ఎంతో నియమావళితో కూడిన జీవితం ధర్మమార్గానికి మాత్రమే లోబడి ఆమోదింప బడుతుంది.

ధర్మం విషయంలో సంస్కృతి ఎప్పుడూ స్వేచ్ఛ యివ్వలేదు. ధర్మాన్ని అతిక్రమించిన వాడు ఎట్టి వాడైనా ,.... ఎంత వాడైనా క్షంతవ్యుడు కాదని స్పష్టం చేస్తుంది. సనాతన ధర్మంతో,..... నిష్ఠతో జీవించిన వారు దేవతలతో సమానమని ప్రస్తుతిస్తుంది.

అన్ని యుగాలలో, అన్ని శతాబ్దాలలో నిరంతరంగా అనేక మంది

మహాత్ములు, జ్ఞానులు, యోగులు ధర్మాన్ని ఆచరించి తమ సమకాలీనులకు, తరువాత తరాలకు, వారి కాలానికి ఉచిత రీతిలో ఉదాహరణలతో బోధిస్తూ వచ్చారు. భారతీయుల అంతరంగాలలో, ప్రవృత్తిలో, వృత్తిలో, విశ్వాసాలలో జీవన ప్రమాణాలలో వానిని నిక్షిప్తంచేసి లోతుగా, గాఢంగా, విశ్వవ్యాప్తంగా వ్యాప్తి చేస్తూనే ఉన్నారు.

సంస్కృతి ఒక ప్రగాఢమైన, సమగ్రమైన సూత్రాల, సనాతన సంప్రదాయం! మేధావులు తీర్చిదిద్దిన అద్భుతమైన, అమోఘమైన రూపకల్పనగా పరిగణింపవచ్చు! అదే.... ఆర్ష విజ్ఞాన సర్వస్వముగా భావించవచ్చు! చతుర్విధ పురుషార్థాల వ్యవస్థ, పంచయజ్ఞ సిద్ధాంతము, చాతుర్యాశ్రమం, వివాహ సంస్కృతి, సంస్కార వ్యవస్థ, ఆధ్యాత్మిక సాధనాసంస్కృతి మొదలైనవన్నీ భారతీయ సంస్కృతి అంతర్భాగాలే అని చెప్పవచ్చు.

ధర్మార్ధ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలు పురుషుని చేత అర్థింపబడుతున్నాయి కనుక అవి పురుషార్ధాలని సార్థక నామధేయాలైనాయి. ధర్మార్థ కామ పురుషార్థాలు మూడు ఒక వర్గమునకు చెందినవి. వేదవిహితమైన ధర్మమే సమస్త ప్రపంచమునకు ప్రతిష్ఠా హేతువై ప్రకాశించు చున్నది. ధర్మమనే ఆధారము, అండ లేకపోతే ప్రపంచమే క్రుంగిపోయి ఉండేదని తైత్తిరీయ ఆరణ్యకం పొగుడుతుంది.

*ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా లోకే ధర్మిష్ఠం*
*ప్రజా ఉపజీవంతి ధర్మేణ పాప మపను*
*దతి ధర్మే సర్వం ప్రతిష్ఠితమ్*
*తస్మా ద్ధర్మం పరమం వదంతి!*

ధర్మమునకు లోబడి ధన, ధాన్య, వస్తు, వాహనాలను ఆర్జించడానినే 'అర్థ' మని పిలుస్తారు. ధర్మమునకు లోబడి సంపాదించిన 'ఆర్జనను' అనుభవించాలి. వేద విహితమైన దాన ధర్మాదుల నాచరిస్తూ భార్యా బిడ్డలతో అనుభవింపచేయాలని విజ్ఞులు చెబుతారు.

*అర్థాన్ ధర్మావిరోధేన ప్రాజ్యైధీరార్జ యేదిమాన్*
*దానభోగోచితాన్ కుర్యాదన్యథా హ్యర్థ దూషణమ్!*

ఋతు కాలాది నియమములతో తమ తమ భార్యలందు అంకురించే 'కామ మనే' కోరికనే మూడవ పురుషార్థముగా లెక్కిస్తారు. సంతానాన్ని పొందుటకు పితృ ఋణ విముక్తి కోసం నిర్వహించే కామము ధర్మ బద్ధమైనదే! కనుక అది కూడా పురుషార్థముగా పరిగణింప దగినదని భగవద్గీత చెబుతుంది.

*'ధర్మావిరుద్ధో భూతేషు కామో ఽ స్మి భరతర్షభ!'*

కామము అనేక ధు:ఖములతో నిండినదని, ఆ కోరికను సఫలము చేసుకొనుటకు ఎన్నోపాట్లు పడవలెనని, వాని వలన కలుగు ఫలితము కూడా అత్యల్పమేనని, దానిని సంపాదించుటకై కష్టపడి, శ్రమపడి చేయునట్టి ఆర్జనము కూడా శాశ్వతము కాదని శంకరాచార్యుల వారు అర్థ కామములు అశాశ్వతములని హితవు చెబుతారు.

*అర్థానా మార్జనే దుఃఖమార్జితానాంచ రక్షణే,*
*నాశే దుఃఖం వ్యయే దుఃఖం దిగర్థం దుఃఖ భాజనమ్!*

మోక్షమంటే 'విడుదల' అని అర్థం! భవబంధాల నుండి విడుదల పొందుటకై అన్వేషించు మార్గమే మోక్షము. దీనిని పురుషార్థముగా పరమ పురుషులు పరిగణిస్తారు. దానిని బడయుటకై అనేక పాట్లుపడి పలువురకు దానిని అందచేయాలని తల్లడిల్లారు.

'బ్రహ్మవిదాప్నోతిపరం' అను వేదాంతమే బ్రహ్మవేత్తకు పరమపద ప్రాప్తి చేకూరుతుందని చెప్పవచ్చు.

*'సర్వజ్ఞస్య దయాకరస్య తవ దేవాగ్రే చిరాన్నృత్యతః*
*శ్రాంతస్యాపి మమాలమిత్యుచిత వాగేకైవ విశ్రాణనమ్!*

అందుకే ... ఓ సర్వజ్ఞా! నీ వలన నాకు బహుమానము లభించలేదు. ఆశతో ఉన్నాను. బహుకాలము నుండి అనేక వేషములు వేసి విసిగి వేసారి యున్నాను. సేవకుని రీతిలో నన్ను అనుగ్రహించు! మోక్షప్రాప్తి కలిగించు! నన్ను కనికరించమని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాను.... వేడుకొంటున్నాను.'

జీవితమే పవిత్రమైన యజ్ఞమనుకుంటే .... మనం జీవించే జీవిత

కాలమంతా యజ్ఞసమయమే! ఈ సమయంలోనే యజ్ఞనిర్వహణకు ఎవరు విఘ్నం కలిగించినా .... ఆటంకం కలిగించినా.... లొంగిపోకుండా ... కలవరపడకుండా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా కర్తవ్య నిర్వహణను అకుంఠిత దీక్షతో నిర్వహించ మనేదే 'పంచయజ్ఞ సిద్దాంతం!'

దేవ పితృ మనుష్య భూతర్షి పూజకం
పంచానాం యజ్ఞానాం అనుష్ఠానం!

ప్రకృతిలోని శక్తిదాయకమైన పంచభూతాలను దేవతలుగా భావించి తెలుపుకునే కృతజ్ఞతనే **దేవయజ్ఞం** అంటారు.... మనిషిని మనిషిగా తీర్చిదిద్ది, పశువుల్లా జీవించకుండా నీతి నియమాలను ఏర్పరచి, ప్రవర్తనా నియమావళిని రూపొందించి వివాహవ్యవస్థ, కుటుంబవ్యవస్థలను ఏర్పరచిన ఋషులను స్మరించడమే **ఋషియజ్ఞం** అవుతుంది.

బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాసాశ్రమాలనబడు నాలుగు వర్ణాశ్రమ ధర్మాలలో... కఠోర బ్రహ్మచర్యంలో అధిక శ్రమకోర్చి, విద్యనభ్యసించి, గృహస్థాశ్రమం స్వీకరించే ముందు ఆచార్యుల వారు బ్రహ్మచారిని యిలా ఆదేశిస్తారు. 'ఇప్పటితో విద్యాధ్యయనం పూర్తి కాలేదు. జీవితంలో నిరంతరం అధ్యయనం చేయాలి. ఏమరుపాటున కూడా మరువకూడదు సుమా!'

'స్వాధ్యాయాన్న ప్రమదితవ్యమ్'

భారతీయ సంస్కృతి పనినే తప్ప పలాయన వాదాన్ని ఎప్పుడూ సమర్ధించదు. జీవితంలోని అన్ని దశలను ఎలా అధిగమించాలో ..... ఆయా దశలలో ఏ ఏ కార్యాలు నిర్వహించాలో... ఎలా ఆయా దశల కాలాన్ని అధిగమించాలో మహాకవి కాళిదాసు రఘువంశంలో విశ్లేషిస్తాడు.

శైశ౽వేభ్యస్త విద్యానాం
యౌవనే విషయైషిణాం।
వార్ధకే మునివృత్తీనాం
యోగేనాంతే తను త్యజామ్।

చిన్నతనంలో గురుశుశ్రూష చేస్తూ ...... గురుకులంలో విద్య నభ్యసిస్తూండాలి. విజ్ఞాన సముపార్జన చేయాలి. గృహస్థాశ్రమ ధర్మంప్రకారం యౌవనంలో వివాహం చేసుకొని భోగభాగ్యాలు అనుభవించాలి. ముసలితనంలో వానప్రస్థం స్వీకరించి ఆధ్యాత్మిక జీవనం తరువాత మునివృత్తితో యోగవిద్యను అభ్యసించి సిద్ధి పొందమని హితవు చెబుతాడు.

భారతీయ సహజీవన విధానానికి మాత్రమే పరిమితమైన ...... ప్రతిష్ఠాత్మకమైనదే 'కళ్యాణ సంస్కృతి'! స్త్రీ పురుషులు శాస్త్రబద్దంగా, న్యాయబద్ధంగా సమాజబద్దంగా దంపతులై సాంసారిక జీవనం సాగిస్తూ ధర్మార్థ కామ మోక్షాల సాధనకు వీలు కలిగించే ప్రక్రియే వివాహం! ఈ వివాహవ్యవస్థ వల్లనే మానవుడు సాంసారిక విషయంలో .... వర్ణాశ్రమ ధర్మనిర్వహణలో ఆరోగ్యకరంగా.... ఆనందకరంగా మన గలుగుతున్నాడు! గనుక గృహస్థాశ్రమమే విశిష్టమైనదని వశిష్ఠ ధర్మసూత్రం చెబుతుంది.

*గృహస్థ ఏవ జయతే గృహస్థు స్తప్యతే తపః*
*చతుర్ణామాశ్రమాణాంతు గృహస్థశ్చ విశిష్యతే!*
*(వశి. 8, 13)*

గృహస్థుడే అధికముగా యజ్ఞము చేయుచున్నాడు. గృహస్థుడే అధికముగా తపస్సు చేయుచున్నాడు. కనుక గృహస్థుడే విశిష్టుడని వివరిస్తారు. నాలుగు వర్ణాశ్రమ ధర్మాలలో అత్యుత్తమమైనదని అభివర్ణిస్తారు.

*'మాంగల్యం తంతునానేన మమ జీవన హేతునా'*

నా సుఖజీవనానికి హేతువైన సూత్రంతో యీ మాంగల్యం నీ మెడలో ముడి వేస్తున్నాను. నువ్వు నూరేళ్ళు వర్ధిల్లాలి' అంటూ మొదటి రెండుముళ్ళూ గట్టిగా ... మూడవముడి వదులుగా వేయమంటారు. మొదటిముడి రెండు శరీరాలను, రెండవముడి ఇరువురి మనసులను శాశ్వతంగా బంధించి వేస్తే .... వానప్రస్థం తరువాత మోక్షప్రాప్తి కోసం ఇరువురు విడిపోవడానికి మూడవముడి వదులుగా వేయమంటారు.

*'సఖాసప్తపధాభవ'!*

సప్తపదితో ఏర్పడిన అనుబంధంతో భార్య 'శ్రేష్ఠతమమైన' దైవకృతమైన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2474**

* * *